క్లుప్తంగా

గొర్రెల పథకం డీడీలు వాపసు ఇవ్వాలి



నారాయణపేట: గత ప్రభుత్వం చేపట్టిన గొర్ల పంపిణీ కింద గొర్రెల కాపరులు ఒక్కొక్కరు చెల్లించిన రూ.43,750 డీడీలను వెంటనేలబ్ధి దారులకు ఇవ్వాలని గొర్ల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో కాపరులు ధర్నా చేపట్టారు. గురువారం పశుసంవర్ధనశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ మాట్లాడారు. గొర్ల కాపరులు నానా ఇబ్బందులు పడి అప్పులు చేసి డీడీలు కట్టి ప్రభుత్వానికి చెల్లించినా.. గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గొర్లకాపరులకు డబ్బుకు చెల్లించి ఆదుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో జీవాలు రోగాల బారిన పడి చనిపోతున్నాయని, చికిత్స అందించాలని, మృతి చెందిన గొర్లకు పరిహారం, అలాగే గొర్లకాపరులకు ఇన్‌స్రూ అమలుచేయాలన్నారు. అనంతరం జిల్లా అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గోపాల్, కనకప్ప,అంజప్ప, గోవిందు, వెంకటప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారులకు పుస్తకాల అందజేత

మక్తల్: ఎస్‌బీఐ బ్యాంకు యూనియన్ నాయకుడు తారక్‌నాత్ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పంపిణీ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.భ్రమరాంబిక, సునిల్, విశ్వేష్, బి.నర్సింహులు, శ్రీనివాస్, వాకిటి రవికుమార్, నవీన్ కుమార్, మధుసూదన్, హెచ్‌ఎం గోపాల్, శ్రీనివాస్, రవీందర్, వనజ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని జీపీఎస్ పాఠశాలలో ఎస్‌బీఐ బ్యాంకు యూనియన్ నాయకుడు తారక్‌నాత్ వర్ధంతి సందర్భంగా గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీవిద్య, బ్యాంకు సిబ్బంది సుమనొట్టి, అవినాష్, కృష్ణయ్య, రాంచందర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష

దామరగిద్ద: మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తి గత 2016లో నమోదైన ఎస్సీ అట్రాసిటీ కేసులో గురువారం ప్రిన్సిపల్ సేషన్స్‌కోర్టు మహబూబ్‌నగర్ కోర్టు ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్ జడ్జి శారద దేవి నేతృత్వంలో జరిగిన విచారణ నేర నిరూపణ రుజువు కావడంలో రెండెళ్ల జైలు శిక్ష పడిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. అన్నసాగర్‌కు చెందిన మల్లేష్ 2016 డిసెంబర్ 16న గ్రామంలో జరిగిన పెద్దల పంచాయతీలో తనను కులం పేరుతో దూశించాడని జగన్నాత్ రెడ్డిపై దామరగిద్ద పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు కాగా కోర్టులో విచారణ అనంతరం సాక్షాధారాలతో నేర నిరూపణ కావడంతో జైలు శిక్షతోపాటు రూ. 15వేల జరిమాన విధించినట్లు తెలిపారు. నేరస్తుడికి శిక్ష పడటంతో కృషిచేసిన పీపీలకు, పోలీస్ అధికారులను అభినందించారు.

మక్తల్ అభివృద్ధికి కృషి



సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- ఎజెండాలోని అంశాల్లో పనులకు ఆమోదం

మక్తల్: నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వార్డులకు తగిన ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా సాధారణ సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని అధ్యక్షతన నిర్వహించారు. వార్డులో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, పైపులైన్లు, వర్షాకాలం సీజన్‌లో పనులపై ఎజెండాలో అంశాల్లో పనులు చేసేందుకు ఆమోదించారు. కాలనీలో సమస్యలు పరిష్కారం చేసేందుకు అన్నివిధాలుగా కృషి చేయాలని కోరారు. కరెంటు పనులు, పైపులైన్ లీకేజీ పనులు చేసేందుకు ఆమోదించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అభివృద్ధి చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. ప్రధాన కూడలి వద్ద కార్మికులు వార్డులో పారిశుద్ధ్య పనులు చేయాలని కోరారు. కొన్ని వార్డులలో సీసీరోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. మక్తల్ మున్సిపాలిటీకీ ఆదాయం వచ్చే పనులు చేయాలన్నారు. వార్డులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్‌లో అన్ని వార్డులలో ప్రాముఖ్యత ఇచ్చి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి, టౌన్ మినీస్టేడియం, చెరువు అభివృద్ధి పనులు చేసేందుకు కృషిచేస్తానని, అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ, వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, కమిషనర్ బోగేశ్వర్లు, ఏఈ మహేష్, టౌన్ ప్లానింగ్ కిరణ్, కౌన్సిలర్లు ప్రసన్నరెడ్డి, శంకరమ్మ, కౌసల్య, శంశోద్దీన్, బీరాల సత్యనారాయణ, స్వేతా రెడ్డి, అర్చన, ఆనంపల్లి కొండయ్య, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలతో పేదలకు చేరువైన వైద్యం

నర్వ: గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య వైద్యశిబిరాలతో నిరుపేదలకు వైద్యం చేరువ వుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో డాక్టర్. వివేక్‌సాగర్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, లివర్ స్పెషలిస్టు ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఐదువందల మందికి కడుపులో అల్సర్‌లు, వాంతులు, మలబద్ధకం, కడుపులోమంట ఇతర సమస్యలపై పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు పోలీస్ జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, శరణప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నీట్‌పై విచారణ జరిపించండి



మక్తల్‌లో రాస్తారోకో చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

మక్తల్: దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై తక్షణమే ప్రధాని మోదీ స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అంబేడ్కర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు.. వారు మాట్లాడుతూ.. నీట్ పరీక్షను వెంటనే రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్‌తో మోదీ చెలగాటం ఆడటం సరికాదన్నారు. పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ విద్యార్థి సంఘాలు, నాయకులు అనిల్, రాజు, మల్లేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఊట్కూరు: నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై ఉన్నతాధికారులతో విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో 30లక్షలకు ప్రశ్నపత్రాలను అమ్ముకోవడం జరిగిందని పలువురిని ఇప్పటికి అరెస్ట్ చేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సుప్రీంకోర్టు జడ్జిలతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

కృష్ణా: నీట్ పరీక్షలో అవకతవకలు చోటు చేసుకొని లక్షలాదిమంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వెంటనే నీట్ పరీక్షలు రద్దు చేయాలని పీవైఎల్ జిల్లా నాయకుడు ఆనంద్ డిమాండ్ చేశాడు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో జరిగిన అవతవకలపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ గందరగోళంగా మారిందన్నారు. వెంటనే పరీక్షను రద్దు చేసి మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



నారాయణపేట: జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సిక్తా పట్నాయక్‌ను గురువారం జెడ్పీచైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అదే విధంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నారాయణపేట రూరల్ : మండలంలోని పేరపళ్ల గ్రామానికి చెందిన బీజేపీ యువజన నాయకుడు అంజి తన జన్మదినం సందర్భంగా తన గ్రామ ప్రభుత్వ యూపీఎస్ పాఠశాలతోపాటు పట్టణంలోని శ్రీహంసవాహిని స్కూల్‌లోని టెన్త్ విద్యార్థులకు సొంత డబ్బులతో పరీక్ష ప్యాడ్లు కొని గురువారం పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు శంకర్, రాజేష్ కుమార్, కుటుంబ సభ్యులు, టీచర్లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయం

మక్తల్: రైతుల సంక్షేమం కోసం ప్రధాని మోదీ నిరంతరంగా కృషి చేస్తున్నారని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ద్యావరింటి నర్సింహరెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు.. దేశంలో దాదాపు 14రకాల ధాన్యం పండించే పంటలకు మద్దతు ధరను పెంచి రైతన్నకు భరోసాను కల్పించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి, మాజీ సర్పంచ్ కుర్వ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట రూరల్ : మహిళలు, బాలికలు తప్పకుండా షీటీంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పోలీసులు బాలరాజు, నమీనా అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీం ఉంటాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలు, విద్యాలయాల్లో బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గుడ్, బ్యాడ్‌టచ్ గురించి తెలియజేశారు. అమ్మాయిలతో పాటు మగపిల్లల్లోను మార్పు రావాలన్నారు. అదేవిధంగా మత్తుపదార్థలు తీసుకోవడంతో కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం వేణుగోపాల్, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అక్షరాభ్యాసం

మరికల్: మండలంలోని తీలేర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం హెచ్‌ఎం అనురాధ మొదటి తరగతిలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవికి విద్యార్థులచే పూజలు చేయించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాలు దిద్దించారు.

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి



డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్న శివశంకర్

నారాయణపేట రూరల్: పోలీస్ వాహనాలను నడిపించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం పోలీసు వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ పెట్రోలింగ్ విధులు చేపట్టే పోలీసులు నిరంతరం కేటాయించిన ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుండాలని, వాహనానికి జీపీఎస్ సిస్టం కనెక్ట్ చేయబడి ఉందని చెప్పారు. ముందస్తు నేరాల కట్టడికి ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. కంప్యూటర్ ఆధారంగా వాహన రూట్‌లను చెక్ చేయడం జరుగుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయన్నారు. వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపర్చాలని, కండిషనల్‌లో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. కార్యక్రమంలో ఐటీకోర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



విద్యార్థుల వివరాలు తెలుసుకుంటున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం

మరికల్: ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం బాలనారాయణ అన్నారు. మండలంలోని ఎలిగండ్ల ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థుల వివరాలతోపాటు కొత్తగా వచ్చిన వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదును వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకలతోపాటు నోట్‌పుస్తకాలను అందజేయాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంతోష్, సీఆర్‌పీ శివకుమార్, వెంకట్ రెడ్డి, హన్మంతు, కల్యాణి, శ్రీనివాసులు, మల్లేష్, శివ, చరణ్, చంద్రకళ పాల్గొన్నారు.

ఘనంగా నవచండీ మహాయాగం



సింగారంలో యాగం నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపేట రూరల్: ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణనందగిరి స్వామి ఆదేశాలతో మండలంలోని సింగారం గిరిపీఠంపై గురువారం నవచండీ మహా యాగాన్ని ఘనంగా నిర్వహించారు. అంబాభవాని మందిరం నిర్వాహకులతో కలిసి శివానందస్వామి ఆధ్వర్యంలో యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. లోకకల్యాణార్థం నిర్వహిస్తున్న కార్యక్రమంలో గ్రామంలో పార్టీలకు అతీతంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు చిట్టెం పర్ణికారెడ్డి, విశ్వజిత్‌రెడ్డి, బీజేపీ నాయకులు నాగురావునామాజీ, రతంగపాండురెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న గ్రామస్తులు

ధరల దరువు

- మండుతున్న కూరగాయల రేట్లు
- లబోదిబోమంటున్న సామన్య జనం

కూరగాయల ధరలు కేజీకి ఇలా..	
పచ్చిమిర్చి	100
టమాట	100
బీరకాయ	100
కాకార కాయ	100
బెండకాయ	80
క్యాప్సికం	80
బీట్‌రూట్	80
చిక్కుడు	60
కాలిఫ్లవర్	60
క్యాబేజీ	60
గోకర	60
దొండకాయ	60
క్యారేట్	80
వంకాయ	60
ఆలుగడ్డ	60

ధన్వాడ: పట్టణానికి వచ్చే కూరగాయల దిగుమతులు భారీగా తగ్గాయి. మార్కెట్‌లో వివిధ రకాల కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయి. గతవారం రోజులుగా ఒక్కో కూరగాయల ధర ఒకటికి ఒకటి పెరుగుతుండటంతో కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు. ఏ కూరగాయలు కొనుగోలు చేయాలన్న ధరలు ఆ మాంతం పెరుగుతుండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి సామన్య ప్రజలది. ఊహించని విధంగా ఈ వారంలోనే కూరగాయల ధరలు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వారం వారం సంతకు వెళ్లి రూ.500 చేతిలో పట్టుకు పోతే తప్పా వారానికి సరిపడే కూరగాయాలు రావడం లేదంటూ వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తెచ్చే కూరగాయలు ధరలు కాస్త మెరుగుగా ఉన్న మార్కెట్‌లో లభించే కూరగాయల రేట్లు అధికంగా ఉన్నయంటూ వాపోతున్నారు. మార్కెట్‌లో కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నా తమకు గిట్టుబాటు ధరలు రావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూరగాయల ధరలు రెట్టింపయ్యాయి..



కూరగాయల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిత్యవసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు పెగిపోతుంటే సామన్య ప్రజలు ఏం కొనాలి, ఏం తినాలి. గతంలో మార్కెట్‌కు వెళ్లి రూ.100లు కూరగాయలు కొంటే సంచినిండా వచ్చేవి, ఇప్పుడు రూ.500 పెట్టినా సంచి నిండే పరిస్థితి కనబడం లేదు. ఇలా అయితే సామన్య ప్రజలు ఏలా బతికేది.

– విజయశాంతి, ధన్వాడ

‘నులి’పురుగులను నివారిద్దాం



నారాయణపేటలో మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, డీఎంహెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట రూరల్ : నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారులకు నులిపురుగులతో జ్వరం, రక్తహీనత, మానసిక, శారీరక తదితర జబ్బులు వాస్తాయని, పౌష్టికాహారం తీసుకోవడంతో చాలా వరకు తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలోపు చిన్నారులకు అరమాత్ర, 19 సంవత్సరాల వరకు ఆల్బెండజోల్ మాత్ర వేయాలన్నారు. ఈ రోజు మిస్ అయిన వారికి ఈ నెల 27న పంపిణీ చేస్తామన్నారు.జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీరావు, గోవిందరాజు, తబితారాణి, సువిశేషమ్మ, వైజయంతిమాల, కౌన్సిలర్ సలీం, సంతోష్, జీహెచ్‌ఎం సత్యనారాయణసింగ్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు, చిన్నారులకు నులిపురుగు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీరావు మాట్లాడుతూ.. పిల్లల కడుపుతో నులిపురుగులు ఉండటంతో జ్వరం, రక్తహీనత, మానసిక, శారీరక వ్యాధులు సోకుతాయని, పౌష్టికాహారం తీసుకోవడంతో చాలా వరకు తగ్గించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎన్‌ఎం వైజయంతి, ఆశాకార్యకర్త రేణుక, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కోస్గి: విద్యార్థులు పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గుండుమాల్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి కిష్టమ్మ సూచించారు. ఈ మేరకు గురువారం నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండుమాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాత్రల వాడకంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఇదే క్రమంలో మండలంలోని ముశ్రీపా జెడ్పీఉన్నత పాఠశాలలో సైతం విద్యార్థులకు హెచ్‌ఎం శేఖరయ్య వైద్యసిబ్బందితో కలిసి విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్తల్: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు ఆయన మాత్రల పంపిణీ చేపట్టారు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి విద్యార్థులకు నులిపురుగుల నివాణ మాత్రలను అందజేయాలని సిబ్బందిని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ విరోజా, ఎంఈఓ వెంకటయ్య, జీహెచ్‌ఎం అనిల్‌గౌడ్, ఎండీ సలాం, మల్లికార్జున్, ఏఎన్‌ఎం సత్యనారాయణమ్మ న్నారు.

మాగనూర్: పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపే నులిపురుగులను సములంగా నులిపేద్దామని మండల వైద్యాధికారిణి నాగజ్యోతిఅన్నారు. గురువారం మండలంలోని పీహెచ్‌సీ పరిధిలోని నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగ్గా వేయించాలన్నారు. సూపర్ వైజర్ వెంకటేష్‌గౌడ్, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ధన్వాడ: 1నుంచి 19 ఏళ్ల వయసున్న పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్.కీర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాలలో గురువారం చిన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్, ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలల హెచ్‌ఎంలు శేఖర్, రాంరెడ్డి ఈ మాత్రల మూలంగా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆ పాఠశాలల ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్ పాల్గొన్నారు.

ఊట్కూరు: నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దజట్రం, పులిమామిడి, ఊట్కూరు, నిడుగుర్తి, మొల్లపల్లి తదితర పాఠశాలలో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. భవాని మాట్లాడుతూ.. మండలంలోని 19 సంవత్సరాలలోపు వారు 5281మంది ఉన్నారని, వారికి మాత్రలు తప్పకుండా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిరణ్‌కుమార్, పీఆర్‌పీ మహేష్, వైద్యసిబ్బంది గోవిందమ్మ, మణిమాల, నర్సింహులు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంతో అన్ని గ్రామాల్లో గురువారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేశారు. ఈ మేరకు.. ఎంపీటీసీ గోపాల్, హెచ్‌ఎం బాలనారాయణ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నులిపురుగుల మాత్రలను వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఈ మాత్రలు పనిచేస్తాయని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో..



మాగనూర్‌లో..



కోస్గిలో..



ఊట్కూరులో..

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ నరేష్

నారాయణపేట రూరల్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు.. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, ఇష్టారీతిగా పుస్తకాలు, యూనిఫామ్స్, ఇతర వస్తువులను అమ్ముతూ చదువును వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. గుర్తింపు ఉన్న పేర్లతో కాకుండా ఇతర పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. వెంటనే ప్రైవేట్ విద్యాసంస్థలపై దృష్టిపెట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షుడు వివేకానంద, రాష్ట్ర నాయకులు ఇంతియాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారం అరికట్టాలి

కోస్గి: ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా పుస్తకాలు, ఇతర వస్తువులు విక్రయిస్తున్నారని, ఇట్టి పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిగా తల్లిదండ్రులను దోపిడి చేస్తూ విద్యావ్యాపారం చేస్తున్న పాఠశాలలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.